మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట

# మంత్రి ఆదేశాలు.. బేఖాతార్!

- తరుగు పేరుతో రైతులకు కుచ్చుటోపీ పెడుతున్న ఆ మిల్లర్
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దోపిడీ
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులపై అధికారులతో మంత్రి సమీక్ష



వరి ధాన్యం కొనుగోలు సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి, ఎమ్మెల్యే (ఫైల్)



గణపురం మండలం వెంకటంపల్లిలో తడిసిన ధాన్యం (ఫైల్)

**వనపర్తి ప్రతినిధి, మే 24 ప్రభాతవార్త:** జిల్లాలో రైస్ మిల్లర్ల ఆగడాలు రోజురోజుకు అధికమవుతున్నాయి. అసలే వేసవి ముగింపు సమయంలో అకాల వర్షాలు తప్పక వస్తాయి. అన్ని తెలిసిన అధికారులు ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్ళముందే మొలకెత్తుతుంటే రైతుల కన్నీటి గోస ఎవరికి పట్టడం లేదు. ఇటీవల వనపర్తి మండలం చిట్యాల గ్రామానికి చెందిన ఓ రైతు తను పండించిన 872 బస్తాల వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, కొనుగోలు చేసేటప్పుడు రైతు నుండి తరుగు పేరుతో బస్తాకు 1200 గ్రాముల చొప్పున అధికంగా తూకం వేయడం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ఎక్కడ అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో ఇవ్వాల్సిన ట్రక్ షీట్ ఇవ్వకుండా రైస్ మిల్లు దగ్గర ఇస్తున్నారని ఈ విధమైన నిర్ణయాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా జిల్లా పౌరసరఫల శాఖ అధికారులకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం విస్మయనికి గురి చేస్తోంది.

**మిల్లర్ల మాయాజాలం...**

ధాన్యం కొనుగోలులో మిల్లర్లు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బస్తాకు 42 కిలోల ధాన్యం ఉంటేనే దింపుకుంటామని లేదంటే కొనుగోలు కేంద్రాలు కు తిప్పి పంపిస్తామంటూ అల్టిమేట్ జారీ చేస్తున్నారు. దీంతో చేసేది ఏమీ లేక సెంటర్ నిర్వాహకులు బస్తాకు అదనంగా రెండు కిలోలు చొప్పున తూకం వేసి ధాన్యం సేకరిస్తున్నారు. దీనిపై రైతులుకొన్ని ప్రాంతాలలోరోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగిన సంఘటనలు ఉన్నాయి. నెల రోజులకు పైగా కొనుగోలు కేంద్రానికిరైతులు తీసుకొచ్చిన వరిధాన్యం తరలించకపోవడం వల్ల ధాన్యం రంగు మారి మొలకెత్తిందని రైతులు వాపోతున్నారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతి పొందిన వ్యక్తుల తో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం తరలించడం లేదని పలువురుప్రశ్నిస్తున్నారు. కేవలం తమకుఉన్నపలకబడితో పైరవీలు చేసి ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈదుస్థితి ఏర్పడినట్లు ప్రజాసంఘాలనాయకులుడిమాండ్ చేశారు.

**మంత్రి ఇలాకాలో రైతులను నిలువు దోపిడీ...**

మంత్రి సొంత నియోజకవర్గంలో తరుగు పేరుతో రైతును నిలువు దోపిడీ చేస్తుంటే పట్టించుకునే నాథుడు లేకపోవడం దురదృష్టకరం. ఇటీవల మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా అధికార యంత్రాంగంతో చేసిన సమీక్ష సమావేశం కేవలం నీటిమీద బుడగలాగా మారింది. జిల్లాస్థాయి అధికారులతో జరిపిన సమీక్ష సమావేశాన్ని సైతం మిల్లర్లు బేఖాతార్ చేశారని మండిపడ్డారు. దీనిపై స్పందించిన మంత్రి రైతుల ఇబ్బందిని తెలియజేయాలని సూచించగా ఓ రైతు లేచి ఇలా మాట్లాడుతూ కేతపల్లికి చెందిన మైరున్ అనే రైస్ మిల్లు యజమానులు రైతులకు 648 బస్తాలు ఉండగా 40 బస్తాలు లెక్క తగ్గించి రసీదు ఇవ్వడం దేనికి సంకేతం అని ప్రశ్నించడంతో వెంటనే మంత్రి కలెక్టర్‌కు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇకనైనా సివిల్ సప్లై అధికారులు మొద్దు నిద్ర వీడి రైతులు పడుతున్న గోసను వెంటనే పట్టించుకొని వారి సమస్యలను పరిష్కరించాలి. మంత్రి ఆదేశాలు అమలు అవుతాయా..ఆ మిల్లర్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారని వేచి చూడాలి. ఇప్పటికే ఆమిల్లర్‌కు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయని బాహాటంగానే చర్చ నడుస్తుంది. ఆ మిల్లర్‌పై ఎలాంటి చర్యలు తీసుకున్నారని వివరణ కోసం రెవెన్యూ కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

### మంత్రి సార్ చెప్తే 40 సంచులు తిరిగి ఇచ్చారు

648 సంచుల ధాన్యం కొనుగోలు చేసే తరుగు పేరుతో 40 సంచుల ధాన్యాన్ని కోత విధించడం జరిగింది. ఇటీవల జరిగిన మంత్రి సారు సమీక్షలో అధికారులకు చెప్పడంతో మరుసటి రోజు 40 సంచులకు సంబంధించిన సమస్య పరిష్కరించారు.

-రమేష్, రైతు పెద్దగూడెం



### మంత్రి ఆదేశాలతో దిద్దుపాటు చర్యలు ఎందుకు?

అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే చాలు రైతుకు నష్టం జరుగుతుంటే అధికారులు సమయస్ఫూర్తి ప్రదర్శించడం. తప్పు చేసిన దాన్ని విచారణ చేసి సదరు మిల్లర్ పై చర్యలు తీసుకోవాలి కాని, సర్దుబాటు చేసే మిల్లర్లను అధికారులు ప్రోత్సహించడం సరికాదు.

- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్



# ఆర్థికంగా ఇబ్బందులున్నా సంక్షేమం ఆపలేదు



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- 76 మందికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 24 ప్రభాతవార్త:** ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 76 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి ఆయన మాట్లాడారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు ఆపడం లేదని ఆయన స్పష్టం చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తూ వారి అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఐదు లక్షల రూపాయల వరకు ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్యాన్ని గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాస్‌యాదవ్, ఫయాజ్, అవేజ్, అజ్మత్ అలి, ఏర్పుల నాగరాజు, గోవింద్ యాదవ్, సంజీవ్ రెడ్డి, మోయాజ్, లీడర్ రఘు, ప్రసాద్ ముదిరాజ్, చర్ల శ్రీనివాసులు, ఖాజా, పీర్ మహ్మద్ సాదిక్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# హైవే విస్తరణ బాధితులకు పరిహారం కోసం కృషి చేస్తా

- నష్టపోయిన వారు దరఖాస్తులు ఇవ్వండి
- అన్నిచోట్లా పరిహారం ఇచ్చి జడ్చర్లలో ఇవ్వలేదు
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి



ఇందిరమ్మ ఇల్లుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, మే 24 ప్రభాతవార్త :** 167వ నంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా జడ్చర్ల పట్టణ పరిధిలో నిర్మాణాల తొలగింపుతో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇప్పించడానికి ప్రయత్నిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీనికోసం బాధితులందరూ తమ దరఖాస్తులను తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన పార్టీ నేతల ఇళ్లను కాపాడుకోవడానికి హైవే అలైన్‌మెంట్ మార్చారని ఆరోపించారు. ఇతర ప్రాంతాల్లోని హైవే బాధితులకు పరిహారం ఇచ్చిన కేంద్రం, జడ్చర్లకు మాత్రం పరిహారం ఇవ్వకపోయినా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు. జడ్చర్ల పట్టణంలోని 20వ, 2వ వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సందర్భంగా అనిరుధ్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి మొదలుకొని కల్వకుర్తి రోడ్డులోని జడ్చర్ల వంద పడకల ఆస్పత్రి వరకూ ఉన్న ఇళ్లు, భవనాలను తొలగించడం జరిగిందని, అయితే ఇతర ప్రాంతాల్లో ఇళ్లు కూలగొట్టాల్సి వచ్చినప్పుడు నష్టపరిహారం ఇచ్చారని, కానీ జడ్చర్ల పట్టణంలో మాత్రం పరిహారం ఇవ్వకపోయినా గత ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రస్తుతం జాతీయ రహదారుల విభాగం అధికారులతో ఈ విషయం గురించి తాను మాట్లాడానని, జడ్చర్ల పట్టణంలో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసానని తెలిపారు. -మిగతా4లో..

# యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం కృషి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 24 ప్రభాతవార్త:** యువతకు నిరంతర ఉపాధి అవకాశాలను కల్పించేందుకు పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా పెట్టుబడుల ప్రోత్సహక కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజిఐ పాస్ కింద పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు, వివిధ శాఖల వద్ద ఉన్నటువంటి దరఖాస్తులకు అనుమతులను జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించి సకాలంలో ఆమోదించాలని అన్నారు. టిప్రైడ్ కింద ఎస్టీ, ఎస్.సి., మరియు వికలాంగుల కేటగిరీ అభ్యర్థులకు 48 యునిట్లుకు సబ్సిడీ మంజూరు చేశామని, మరియు ఈ సమావేశములో జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్ యాప్) ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్న ఎఐ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్ యువత నైపుణ్యాలను గుర్తించి, అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ రంగ ఉద్యోగాలను సూచించడం ద్వారా ఉద్యోగార్థులు పరిశ్రమలకు కీలక వారధిగా పనిచేస్తుందని తెలిపారు. డీఈఈటీ ద్వారా ఉద్యోగార్థులకు రెజ్యూమె తయారీ మార్గదర్శనం, స్థానం ఆధారంగా ఉద్యోగ నోటిఫికేషన్లు, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్ అవకాశాల హైలైట్, జాబ్ మేళాల నిర్వహణ వంటి సేవలు అందించబడుతుందని అన్నారు. వెబ్‌సైట్, ఆండ్రాయిడ్, ఐఓఎస్ అప్లికేషన్ల ద్వారా ఎన్‌రోల్‌మెంట్, జాబ్ పోస్టింగ్‌లు, జాబ్ అలర్ట్‌లు, హెచ్ఆర్‌లతో చాట్‌లు, ఇంటర్వ్యూలు వంటి ఫీచర్లను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీఈఈటీలో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని అన్నారు. జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను డీఈఈటీలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఈ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. డీఈఈటీ యాప్‌లో కళాశాల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునేలా అధికారులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో బి.సచిన్, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ యం. రామ్మోహన్, జిల్లా పంచాయితీ అధికారి ఆర్.రాఘవేంద్రసింగ్, జిల్లా ఎంప్లాయిమెట్ అధికారి యం.మధన్ మోహన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల యం.శ్వేత, మెప్మా కోర్డినేటర్, ఆర్.టి.ఓ., డి.ఇ., ఎలక్ట్రిసిటి, డి.టి.సి.పి., ఫైర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కళలలో విద్యార్థులు ప్రతిభ కనబరచాలి

- పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమ్మర్ క్యాంపును పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్, మే 24 ప్రభాతవార్త:** ప్రజలు నిత్య జీవితంలో ఆచరించే ఆచార వ్యవహారాలు కలలను సంస్కృతిగా ఆ ప్రాంత ప్రజల ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప కలలను పలు వేదికలపై ప్రదర్శించి వారి గొప్పతనాన్ని ఇతర ప్రాంతాలకు చాటి చెప్పే అవకాశం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతుందని, తరాల నుండి కొనసాగుతున్న సాంస్కృతిక కలలను భావితరాలకు అందించే ఉద్దేశంతోనే రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత సాంస్కృతిక సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులు దేశ సంస్కృతిని అలవర్చుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలోని మినీ స్టేడియంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రారంభమైన ఉచిత సాంస్కృతిక శిక్షణ తరగతులను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ వేసవిలో విద్యార్థినీ, విద్యార్థులు, యువత సమయాన్ని వృధా చేయకుండా ఇతర ప్రాంతాలకు వెళ్లి నేర్చుకునే అవసరం లేకుండా, మన ప్రాంతంలోనే నేర్చుకునే విధంగా హైదరాబాద్ నుంచి కళాకారులను రప్పించి ఇక్కడే ట్రైనింగ్ ఏర్పాటు చేశామని, ఇట్టి అవకాశాన్ని కొల్లాపూర్ ప్రాంత విద్యార్థులు ఉపయోగించుకోవాలనిపిలుపునిచ్చారు. నియోజకవర్గం నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చేందుకు రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంజరిగిందని మీకు ఎల్లప్పుడూ అన్ని రంగాల్లో రత్నగిరి ఫౌండేషన్ అండగా ఉంటుందని వెల్లడించారు. అనంతరం శిక్షణ జరుతుతున్న కార్యక్రమాల్లో భాగంగా పేరిణి, బోనాలకోలాటం, కర్ణాటక సంగీతం, పెయింటింగ్, ఫోక్ డాన్స్ కేంద్రాలను సందర్శించారు. హైదరాబాద్ నుంచి వచ్చి శిక్షణా ఇస్తున్న ట్రైనర్స్‌తో మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు వున్నారు.




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట, మే 24 ప్రభాతవార్త:** నకిలీ విత్తనాల నియంత్రణపై టాస్క్ ఫోర్స్ సమావేశం నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో జాయింట్ యాక్షన్ టీం కలిసి నకిలీ విత్తనాలు నియంత్రణపై చర్యలు తీసుకుంటారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో డీఎస్పీ లింగయ్యతో కలిసి నకిలీ విత్తనాల విక్రయాలపై ముందస్తు చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏవోలు విత్తన దుకాణాల పై తనిఖీలు నిర్వహించాలన్నారు. సీడ్ డీలర్లు ఎలాంటి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు అమ్మరాదని తెలిపారు. డీలర్లు లూస్ విత్తనాలు ఫేక్ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఏవోలు వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ కూడా నకిలీ విత్తనాలు అమ్మకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మిన సీడ్ వ్యాపారులపై పిడిఎఫ్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. 2024లో నకిలీ విత్తనాల మీద 8మందిపై పిడిఎఫ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పీడీయాక్ట్ నమోదు చేస్తే వారు ఒక సంవత్సరం జైలులో శిక్ష అనుభవించాల్సి వస్తుందన్నారు. సీడ్ డీలర్లు సహకరించి నకిలీ విత్తనాల నిరోధానికి కృషి చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ జిల్లాలో సీడ్ వ్యాపారులు తమకు సహకరించి నకిలీ విత్తనాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు తెలిస్తే తమకు గానీ ఎస్పీకిగానీ సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో డిఏవో, ఎడిఏ ఎస్‌హెచ్‌ఓ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిత్తల్‌తో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, మే 24, ప్రభాతవార్త:** గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలోగ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని సిసిఎల్ఏ సెక్రటరీకి కలెక్టర్ వివరించారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించడం జరిగిందని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 81 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి జోగులాంబ -మిగతా4లో..

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు : డీఈఓ



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ రమేష్ కుమార్

**కల్వకుర్తి, మే24 ప్రభాతవార్త:** ప్రతి ఉపాధ్యాయుడు వృత్తి నైపుణ్యం పెంపొందించుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా స్థాయిలో 1934 మంది ఉపాధ్యాయులు, మండల స్థాయిలో 1368 మంది ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు, నేటితో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు పూర్తి అయినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ వెల్లడించారు. శనివారం తిమ్మాజీపేట, బిజినపల్లి, నాగంకర్నూల్, మండలాలలో కొనసాగుతున్న చివరి రోజు శిక్షణ తరగతులను డీఈఓ రమేష్‌కుమార్ సందర్శించారు. -మిగతా4లో..

## గువ్వలోనిపల్లిలో మిషన్ భగీరథ నీళ్లు బంద్


గువ్వలోనిపల్లిలో మిషన్ భగీరథ పైప్ లైన్లు ధ్వంసమైన దృశ్యం

**ఉప్పునుంతల, మే24 ప్రభాతవార్త:** మండలంలోని గువ్వలోనిపల్లిలో మంచినీటి సరఫరా అందించే మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం కావడంతో మంచినీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పైపు లైన్ ధ్వంసం అయ్యి వారం రోజులు దాటినా పట్టిం చుకోవడంలేదని వారు ఆరోపించారు. గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని స్థానిక ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఎప్పటికప్పుడు ఆదేశిస్తున్న మిషన్‌భగీరథ (గ్రిడ్డు)ఏ ఈ పట్టించు కోకపోవడంతో తమకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఎన్నో రోజులుగా మురుగున పడిన బోర్లను ఆశ్రయించవలసిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా మిషన్ భగీరథ పైప్‌లైన్ ద్వారా తాగునీరు అందిస్తున్నామని చెబుతున్న క్షేత్ర స్థాయిలో అది. కారుల నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి నెలకొందని, గత వారం రోజుల నుంచి తాగునీటి కోసం తల్లడిల్లి పోతున్న పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పైపులైన్ ధ్వంసం చేసిన వ్యక్తి ద్వారా త్వరితగతిన పూర్తి చేస్తామని మిషన్ భగీరథ ఏఈ సాయికుమార్ వివరించారు. ఆ పైపు లైను మిషన్ భగీరథ గ్రిడ్డు పరిధి లోకి వస్తుందని అయినప్పటికీ తాను గ్రిడ్డు ఎఇ సహకారంతో తాను క్షేత్రస్థాయిలో ఉండి పని పూర్తి చేయిస్తానని మిషన్ భగీరథ ఏఈ సాయికుమార్ తెలిపారు.

## ఉపాధి కూలీల డబ్బులు చెల్లించండి


ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న సాంబశివుడు దృశ్యం

**దేవరకద్ర, మే 24 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలు దాదాపు 8 వారాల నుంచి వేతనాలు పడక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా రోజువారి కూలీ రూ. 100నుంచి 160లు మాత్రమే వస్తున్నాయి. నిజానికి రూ.320లు ప్రతి రోజు ఇవ్వాలి కానీ రోజు అతి తక్కువ వేతనాలతో చాలా ఇబ్బందులు గురవుతున్న ఉపాధి కూలీలను ఆదుకోవాలని అదేవిధంగా ఫస్ట్ ఎయిడ్ మెటీరియల్ ఇన్సూరెన్స్ పని భద్రత మేటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు సాంబశివుడు ఉపాధి కూలీలతో పనిచేస్తున్న ప్రదేశంలో ఆయన వారితో వారం నాడు మాట్లాడారు. అధికారులు స్పందించి ఉపాధి కూలీల డబ్బులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బాధితుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


పెద్దాపూర్‌లో బాధితున్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**ఉప్పునుంతల, మే24 ప్రభాతవార్త:** మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన తాళ్ల నిరంజన్ గత కొన్ని రోజుల క్రితం ఆటోలో పెద్దాపూర్ నుంచి తెలకపల్లికి వెళ్తుండగా తెలకపల్లి సమీపంలోని శివగంగ ఫంక్షన్ హాల్ వద్ద ఆటో బోల్తా పడి తాళ్ల నిరంజన్‌కు కాలుకు గాయం కావడంతో పాటు శరీర భాగాలకు గాయాలయ్యాయి. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న తాళ్ల నిరంజన్ పరిస్థితి విషమంగా ఉందని మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు అందించిన మేరకు శనివారం నాగర్ కర్నూల్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధితుని పరామర్శించారు. గత ఐదు రోజుల క్రితం తన కాళ్ళకు జరిగిన ప్రమాదం తీవ్రంగా ఉండడంతో కాలును వైద్యులు తొలగించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యేకు బాధితుడు వివరించారు. బాధితుడిని పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. వ్యవసాయం సాగు చేసుకుని బతికే కుటుంబానికి ఈ రకంగా సంఘటన జరగడం చాలా బాధాకరం, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మీకు మేము అండగా ఉంటానని మీకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో పాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు, గ్రామ సంఘం అధ్యక్షుడు గెలువయ్య, నాయకులు స్కైలాబ్, పర్వతాలు, రేణయ్య, నాగరాజు తదితరులు

## శరవేగంగా ఇంటర్నల్ సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులు

- పనులను పర్యవేక్షించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్



**భూత్పూర్, మే 24, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణంలోని పలు వార్డులలో ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజి పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం భూ త్పూర్ మున్సిపాలిటీ పట్టణం లోని నాలుగో వార్డు ఇందిరా నగర్ కాలనీలో రు.25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆర్అండ్‌బి సర్వీస్ రోడ్ నుంచి ఇందిరానగర్‌కాలనీకి వేస్తున్న 500మీటర్ల సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్ స్వయంగా పర్యవేక్షించారు. నవీన్‌గౌడ్ వెంట కాంగ్రెస్ నాయకులు బోరింగ్ నర్సింహులు, గద్దం ఎల్లప్ప, నిమ్మల సాయికుమార్ యాదవ్, మండి రాము తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్‌కు ఘన సన్మానం



**శ్రీరంగాపూర్, మే24 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల తహసిల్దార్‌గా ఉన్నటు మురళి శ్రీరంగాపూర్ మండలం నుంచి పెబ్బేరు మండలానికి బదిలీకావడం జరిగింది. శ్రీరంగాపూర్ మండలం బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షుడు ధర్మేందర్, ఉపాధ్యక్షుడు గుంటి రవిసాగర్, కార్యదర్శి రవి, ప్రధాన కార్యదర్శి రమేష్, మండల యూత్ బీసీ పొలిటికల్ జేఏసీ సోప్పరి రమేష్, భాస్కర్, శివ తదితరులు తహసిల్దార్ మురళిని శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది. వనపర్తి జిల్లా డిఓ ఈఓ అడ్మిషన్ ఆఫీస్ నుంచి శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి నూతన తహసిల్దా రుగా రాజాసాగర్ రావడం జరిగింది. బీసీ పొలిటికల్ జేఏసీ వారు శాలువాతో సన్మానించడం జరిగింది.

## భూత్పూర్ ఎంఈఓ ఉషారాణికి ఘన సన్మానం


భూత్పూర్ ఎంఈఓ ఉషారాణిని సన్మానిస్తున్న పీఆర్‌టీయు టీఎస్ నాయకులు, సభ్యులు

**భూత్పూర్, మే 24, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజుల ఎఫ్ఎల్ఎన్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రాథమిక స్థాయి విద్యలో నేర్వడం, గణితంలో నేర్పరితనానిన పెంపొందించేందుకు ఉద్దేశింపబడిన ఎఫ్ఎల్ఎన్ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం కోర్సు డైరెక్టర్, మండల విద్యాధికారిణి ఉషారాణిని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించి శిక్షణలో మెలకువలునేర్పిన ఆర్‌పీలుఆనంద్‌రెడ్డి, శ్రీనివాసులు, ఇంతియాజ్, రాజ్ మోహన్, రేఖారాణి, పద్మనాభుడు, చంద్రశేఖర్, ఖాదరయ్యలను పీఆర్‌టీయు టీఎస్ నాయకులు, సభ్యులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పీఆర్‌టీయు టీఎస్ భూత్పూర్ మండల శాఖ అధ్యక్షుడు సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కృష్ణతో పాటు ఇతర సభ్యులు పీఆర్‌టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యాదయ్య, సురేష్‌రెడ్డి, సాయిరాంగౌడ్, నరేందర్, సురేందర్, దస్తయ్య ఇతర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జాబితా పంపాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ


ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పై అధికారులతో సమీక్ష చేస్తున్న అదనపు కలెక్టర్

**గద్వాల, మే 24, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి, పరిశీలించిన జాబితాను వెంటనే జిల్లా స్థాయికి సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హుల వివరాల జాబితాను వెంటనే అందజేయాలని అన్నారు. ఫైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత ఎ.ఈ.లు క్షేత్రస్థాయిలోపనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. ఎ.ఈ లు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులు నిర్మాణం పనులను ప్రారంభించుకొనే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను జాప్యం లేకుండా వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రభు త్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు. లబ్ధిదారుల వివరాల సాఫ్ట్ కాపీని బ్యాంకులకు వెంటనే పంపించాలని, అలాగే సెక్టార్‌వారీగా నాన్ లింకేజ్ బ్యాంకింగ్ వివరాలతో జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. సోమవారంలోపు లబ్ధిదారుల బ్యాంక్ వివరాల నిర్ధారణను పూర్తి చేసి, తుది జాబితాను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. అధికారులు, బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, పి.డి హౌసింగ్ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- అకాడమిక్ మానిటరింగ్ అధికారి శఫ్రుదీన్


శిక్షణ మాడ్యుల్‌లను విడుదల చేస్తున్న అకాడమిక్ మానిటరింగ్ అధికారి శఫ్రుదీన్

**ఉప్పునుంతల, మే24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో నమ్మకం వచ్చే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల శాతం పెంచి నాణ్యమైన విద్యను అందించాలని అకాడమిక్ మానిటరింగ్ అధికారి శఫ్రుదీన్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయంలో గత ఐదు రోజుల నుంచి మౌలిక భాష గణిత సామర్థ్యాల (ఎఫ్ఎల్ఎన్) పైన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో భాగంగా శనివారం అకాడమిక్ మానిటరింగ్ అధికారి శఫ్రుదీన్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శోభన్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతోమాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు నమ్మకం కలిగే విధంగా అవగాహన కల్పిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు ఉచిత నిర్బంధ విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ, రెండు ఏకరూప దుస్తుల పంపిణీ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ మనం అందిస్తున్న విద్య పట్ల వారికి నమ్మకం కలిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా శిక్షణ మాడ్యుల్ లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని సబ్జెక్టులను విద్యార్థులకు అర్థవంతమైన బోధన చేయడానికి పాఠ్య ప్రణాళికల ఆధారంగా బోధనోపకరణాలతో కృత్యాధార పద్ధతిలో బోధించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషులలో ధారాళంగా చదవడం, రాయడంలో, గణితంలో బాగాహారం చేయడంలో గణితాన్ని నిజ జీవితంలో ఉపయోగించడంలో వెనుకబడుతున్నారని, ఈ సామర్థ్యాలు సాధించడానికికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైనవిద్యను అందించాలని సూచించారు. ఈ శిక్షణకు కోర్స్ డైరెక్టర్‌గాఎంఈఓ చంద్రశేఖర్, రిసోర్స్ పర్సన్‌లుగా తెలుగుకు చైతన్య, రామస్వామి, ఇంగ్లీష్‌కు వెంకటేష్, అమీర్ పాషా, గణితంకు జగదీష్, మహేష్, పరిసరాల విజ్ఞానంకు రమేష్, మల్లికార్జున్ లు వ్యవహరించారు. వివిధ పాఠశాలల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి వైఖరితో సమాఖ్య వ్యవస్థకు నష్టం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాం నాయక్, యంవి రమణ


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీరాం నాయక్

**గద్వాల, మే 24, ప్రభాతవార్త:** బిజెపి వైఖరితో దేశంలో సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర నష్టం జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాం నాయక్, యంవి రమణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ.వరం జ్యోతి సభాధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక లక్షణమైన కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దేశం మొత్తానికి ఒక్క దక్షిణ భారత దేశం మాత్రమే 60 శాతం పన్నుల రూపంలో ఆదాయాన్ని అందిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు 20శాతానికి మించి ఆదాయాన్ని తిరిగి ఇవ్వడం లేదని విమర్శించారు. సంపదని సృష్టించేది ఒకరైతే, ప్రతిఫలాలు మాత్రం ఇతరులు అనుభవిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో చట్టసభలు ఆమోదించిన చట్టాలు, బిల్లులు, సైతం గవర్నర్ వ్యవస్థ ద్వారా అడ్డుకుంటున్నారని, నిధుల కేటాయింపులో కూడా వివక్ష చూపుతున్నారని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆకలి, దారిద్రం, నిరుద్యోగం ఆర్థికమాంద్యం, నుండి తప్పించుకోవడానికి బిజెపి తన విద్వేష, విభజన రాజకీయాలను కొనసాగిస్తున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆర్థిక పరిస్థితి గురించి అంచనా వేయకుండానే ప్రజలకు హామీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోవడం వల్ల, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల వల్ల జిల్లాలో నష్టపోయినపశుపోషకుల, రైతుల కుటుంబాలను అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి వెంటనే వారికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు, రేపల్లె దేవదాసు, జి.రాజు, మద్దిలేటి ఉప్పేర్ నరసింహ, నర్మద, ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

## పెనిమిళ్ళలో ఘనంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం


బొడ్రాయి వద్ద ప్రత్యేకంగా అభిషేకం చేస్తున్న మార్కెట్ మాజీ వైస్ చైర్మన్

**ఉప్పునుంతల, మే 24 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమెళ్ళ గ్రామంలో శుక్రవారం నుంచి ప్రారంభమైన బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండో రోజైనా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు జక్కా చంద్రశేఖర్ రెడ్డి, మారం సురేష్ రెడ్డి, విజయ పాల్‌రెడ్డితో పాటు బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బొడ్రాయి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో వేకువ జామున 5 గం.లకు ఆలయాల శుద్ధి, అలంకరణ, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ దేవతలైన కోట మైసమ్మ, పెద్దమ్మ, పోచమ్మ దేవతలకు బోనాలనుసమర్పించారు. భారీ సంఖ్యలో బోనాలు తీశారు. కనకదుర్గ అమ్మవారికి జలాభిషేకం, హోమం తదితర కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జక్కా చంద్రశేఖర్ రెడ్డి, మేడసాని విజయేందర్ రెడ్డి, జంగి రెడ్డి, స్థానికులు ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరయ్య, మాజీ ఎంపిటిసి వీరయ్య, హుస్సేన్, పర్వత రెడ్డి (రాజు), గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించాలి

- ఎంఈఓ దుంకుడు శ్రీనివాస్


మాట్లాడుతున్న ఎంఈఓ

**దేవరకద్ర, మే 24 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను సాధించాలని ఎంఈఓ దుంకుడు శ్రీనివాస్ అన్నారు. మహబూబ్‌నగర్‌లోని గత రోజులుగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో దేవరకద్ర మండల స్థాయి ప్రాథమిక ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ శనివారం విజయ వంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని ఎంఈఓ దుంకుడు శ్రీనివాస్ సందర్శించి ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిలో విద్యా ప్రమాణాలు పెంచాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని అన్నారు. విద్యార్థుల కోసం మెరుగైన బోధన పద్ధతుల, విద్యార్థుల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా బోధన, విద్యార్థుల సామర్థ్యాలను ఎలా పెంచాలనే అంశాలపై ఇచ్చిన శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని కోరారు. మండల విద్యాధికారి, కోర్స్ డైరెక్టర్ బలరాం మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులే కీలకమని అన్నారు. ప్రాథమిక దశలోనే విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరచి వారికి చదవడం రాయడం నేర్పించాలని కోరారు. దీనికి ఆనుగుణంగా పాఠ్యాంశాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. కనీస అభ్యాసన సామర్థ్యాల సాధనయే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. డిఆర్పీ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల స్థాయికనుగుణంగా విద్యా బోధన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు సూర్మి రాఘవేందర్, రమేష్, శంకర్, పవన్, శ్రీనివాస్‌రెడ్డి, యం.రాఘవేందర్, నాగరాజు, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

**రాజాపూర్, మే 24 ప్రభాతవార్త:** తిర్మలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి యాదయ్య రూ. 1,51,000 ఒక లక్ష యాభై ఒక్కవేల విరాళము అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి, నర్సింహామూర్తి, పుల్లారెడ్డి, మల్లయ్య, యాదయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలయ్య, పి.నర్సిములు, విష్ణు వర్ధన్‌రెడ్డి, సి.నర్సిములు, నర్సింహా, ఆంజనేయులు, నర్సిములు, వెంకటేష్, పి.చంద్రయ్య, చంద్రయ్య, కృష్ణయ్య, సత్యం, కృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

## అనుమతులను పరిశీలించిన ఆర్ఐ


ఇసుక ట్రాక్టర్ అనుమతి పత్రాలను పరిశీలిస్తున్న ఆర్ఐ

**ఉప్పునుంతల, మే 24 ప్రభాతవార్త:** మండలంలో సాగునీరుకు అండగా నిలిచిన దుందుభి వాగు నుంచి అనుమతుల పేరిట వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు నడుస్తుండడంతో శనివారం మండలంలోని మామిళ్ళపల్లి గ్రామ సమీపంలో ఇసుక ను తరలిస్తున్న ట్రాక్టర్ అనుమతులను మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుజాత క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమతుల పేరిట అక్రమంగా ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు.

## రైతులకు అందుబాటులో 80 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు

- రైతులు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి
- మండల వ్యవసాయ అధికారి రవికుమార్

**ఇటిక్యాల, మే 24 ప్రభాతవార్త:** ఉమ్మడి ఇటిక్యాల ఎర్రవల్లి మండలాలకు కలిపి 80 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు 50 శాతం సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం రైతులు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులకు వివరించారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం మరియు ఆధార్ కార్డు తీసుకొచ్చి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి పర్మిట్ తీసుకొని ఎర్రవల్లిలో గలపుటాన్‌దొడ్డి సింగల్ విండో సొసైటీ వద్ద రైతులు విత్తనాలు తీసుకోవచ్చని 30కేజీల విత్తనాల బస్తాకు 4275 రూపాయలు కాగా 50శాతం సబ్సిడీపై రూ.2137.50లు చెల్లించి రైతులు జీలుగు విత్తనాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ రైతులను కోరారు.

**రైతులు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి:** రైతులు కేంద్రం ప్రభుత్వాల పథకాల అమలుకు ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల గుర్తింపు కార్డులు కేటాయించేందుకు తెలంగాణ రాష్ట్రంలో ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని పీఎం కిసాన్, పంటల బీమా, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, విత్తనాలు అందాలంటే ఈ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని అంతేకాక ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలని రైతుల మొబైల్‌కు ఓటిపి వస్తుందని అందువల్ల పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ ఉమ్మడి మండల రైతులను కోరారు.

## తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**భూత్పూర్, మే 24, ప్రభాతవార్త:** తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని ముదిరాజ్ సామాజిక వర్గంకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు సంఘం తరఫున ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నారు. పురస్కారాలను వచ్చే నెల(జూన్) 8వ తేది ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కల్యాణ మండపంలో జరిగే ప్రత్యేక సమావేశంలో అందజేస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు రజనీకాంత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల్లో 600మార్కులకు గాను 500 మార్కులకు పైన సాధించిన ముదిరాజ్ సామాజికవర్గం విద్యార్థిని విద్యార్థులకు ఈ పురస్కారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. టెన్త్‌లో 500ల మార్కులకు పైన సాధించిన ముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులు తమ పూర్తి వివరాలతో వచ్చే నెల(జూన్) 2వ తేదిలోపు తమకు అందజేయాలని కోరారు. అర్హతలున్న ముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులు 7569993332 (రజనీకాంత్-మహబూబ్‌నగర్), 7993435626(గోనెల శ్రీనివాస్-మహబూబ్‌నగర్), 9912387366(రాజమూరి శ్రీనివాస్-దేవరకద్ర), 9985155796(రమణ-జడ్చర్ల)లకు తమ వివరాలను వాట్సాప్ చేయాలని తెలంగాణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడురజనీకాంత్ కోరారు. ఐదొందలమార్కులకు పైన తెచ్చుకున్న జిల్లాలోనిముదిరాజ్ సామాజిక వర్గం విద్యార్థిని విద్యార్థులు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలు


ఎర్రశేఖర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**ధన్వాడ, మే24 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ జన్మదిన వేడుకలు ధన్వాడలో ఘనంగా జరుపుకున్నారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహనాయుడు ముదిరాజ్, సమక్షంలో కేకు కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో కొండా రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ధన్వాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె.శంకరయ్య, నీరటి రాంచంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నీరటి బాబా, ముత్యం రాములు, నీరటి ఉషనయ్య, నీరటి శివ, నీరటి సంజీవ మని భార్గవ నాయుడు, నీరటి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొని యువకుడు మృతి

**ధన్వాడ, మే 24 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోనిపల్లి శివారులో హైవే రోడ్డుపై లారీ ఓవర్ లోడ్‌తో ఆగి ఉన్నది. జక్లేర్ గ్రామం మక్తల్ మండలానికి చెందిన కొంకలి రాజు తండ్రి శివరాములు (26) తన గ్రామం నుండి పసుపుల గ్రామానికి బైక్‌పై వెళ్లే క్రమంలో ఆగివున్న లారీని వెనకాల నుండి ఢీ కొని అక్కడే పడిపోయాడు. స్థానికులు చూసి అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వారు అక్కడి నుండి ఉస్మానియా ఆసుపత్రికి పంపించగా శుక్రవవారం రాత్రి చనిపోవడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. మృతుడు భార్య రాజేశ్వరిని సంవత్సరం క్రితమే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భార్య ఇప్పుడు 6 నెలల గర్భవతి. మృతుడు వృత్తిరీత్యాఅజాక్స్ డ్రైవర్‌గాపనిచేసేవాడని గ్రామస్తులు తెలిపారు.


ఆగిఉన్న లారీని ఢీకొని పడిపోయిన యువకుడు

# పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను అరెస్టు చేసి శిక్షించాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**కల్వకుర్తి, మే 24 ప్రభాతవార్త:** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. కల్వకుర్తి పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ భవన్‌లో శనివారం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది చనిపోయారని, పాకిస్తాన్ ఇండియా మధ్యన యుద్ధానికి దారి తీసిన సంఘటనకు పాల్పడిన దోషులను ఇంటలిజెన్స్ ఇంత నెట్వర్క్ పెట్టుకొని ఇప్పటికీ అరెస్టు చేయకపోవడం, వారిని గుర్తించకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో మంచి సంబంధాలు ఉన్నాయని, మిత్రుడని చెప్పే మోడీ ఏలాంటి ఒప్పందం లేకుండా పాకిస్తాన్ ఇండియాకు సంబంధం లేకుండా 2 దేశాల కంటే ముందే నేను జోక్యం చేసుకొని ఇండియా,పాకిస్తాన్ యుద్ధాన్ని విరమింప చేశానని మోడీ ప్రకటించడం వెనక అంతర్యమేమిటని, ప్రధాని మోడీ ఈ విషయంపై నోరు విప్పలేదని ఏలాంటి ప్రకటన చేయకపోవడం బాధకరమన్నారు. ఈ దేశంలో పుట్టి దోపిడీ వ్యవస్థపై తమదైన పంతాలో పోరాడుతున్న మావోయిస్టులు చర్చలకు సిద్ధమని చెప్తున్నప్పటికీ ప్రభుత్వం వారిని చంపేస్తామని అమిత్ షా చెప్తున్నారని ఇది అ ప్రజాస్వామికమైన సంఘటన అని, వారిని చంపే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని అన్నారు. తప్పు చేస్తే చట్టపరంగా శిక్షించటానికి కోర్టులు ఉన్నాయని, భూటకపు ఎన్కౌంటర్లు నిలిపి మావోయిస్టులతో చర్చలు నిర్వహించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ రజదోత్సవాల సందర్భంగా కెసిఆర్ ఒక్క నిమిషం కూడా బిజెపిపై మాట్లాడకపోవడం పైన కవిత రాసిన లేక కు కేసిఆర్ సమాధానం చెప్పాలి, లేకపోతే ప్రజలకు అనేక అనుమానాలు కలిగించడానికి తావిస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ మతతత్వ ఎజెండాతో ముందుకెళ్తున్న బిజెపితో టిఆర్ఎస్ కలిసి పనిచేయడానికి సిద్ధపడుతున్నట్లుగా ప్రజలు భావించాల్సి వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు,జిల్లా కార్యదర్శి యువసభ్యులు ఆర్.శ్రీనివాసులు, బి.ఆంజనేయులు, దేశ్యనాయక్, సి.ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య, పి. పరశురాములు, ఎం. శ్రీనివాసులు, పి.నరసింహ, శివవర్మ, అశోక్,తారాసింగ్, నిర్మల,నాగరాజు, బాలస్వామి, పొదిలి రామయ్య, మరియు పార్టీ నాయకులు బాల్రెడ్డి, జగన్ రామార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ కార్యక్రమాలు


మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహులు

**మానవపాడు, మే 24ప్రభాతవార్త:** అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు నాలుగో రోజు శనివారం ముగిశాయి.ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్లు శివప్రసాద్, రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నూతన పద్ధతులతో బోధన చేయాలని తెలిపారు. గత మూడు రోజుల నుంచి ఆయా సబ్జెక్టుల వారిగా ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంఛార్జీలు హేమలత, అనిత బాయి ఆర్పీలు రాణి,శాలం విజయభాస్కర్ రెడ్డి, గజరాజు సత్యనారాయణమూర్తి ,మక్బూలు కుమార్ నాయుడు, ఆనందం బజారన్న, సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వడ్డేపల్లిలో:** వడ్డేపల్లి మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవనంలో శనివారం కిశోర బాలికల సంఘాల అభివృద్ధికి సంఘాల బలోపేతంపై శనివారం టాస్ కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి నరసింహులు హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎం.వి ఫౌండేషన్ సభ్యులు శ్రీదేవి, ఏపీఎం మహేష్ టాస్ జిల్లా మెంబర్ రజిత, కిశోర బాలికల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గురుకుల పూర్వ విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

**వెల్దండ, మే 24 ప్రభాతవార్త:** 2017 నుంచి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసి నిరుద్యోగులుగా ఉన్న పూర్వపు విద్యార్థులకు గురుకుల విద్యాసంస్థ ఉన్నతీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని వెల్దండ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణ రత్నం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 25 ఏళ్ల వయసు కలిగిన పూర్వపు విద్యార్థులకు వివిధ రంగాలలో వృత్తి నైపుణ్య శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఆసక్తిగల గురుకులాల పూర్వపువిద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు.పూర్వపు విద్యార్థులుఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిశిక్షణ పొందాలని సూచించారు.

## పుల్లూరు టోల్ ప్లాజా వద్ద చెక్ పోస్టు ఏర్పాటు


చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేస్తున్న దృశ్యం

**మానవపాడు, మే 24 ప్రభాతవార్త:** ఉండవల్లి మండలం జాతీయ రహదారిపై పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర పశు సంవర్ధక శాఖ అధికారులు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ మండల అధికారి శంకరయ్య మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ఆవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు వాటిపై తనిఖీలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఈచెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఆవులను అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ ప్రకాష్ పోలీస్ సిబ్బంది వీరు నాయక్ ఉస్మాన్ పాష పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**శ్రీరంగాపూర్, మే 24 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన కేశపాగ శాంతమ్మ భర్త ముత్యాలు (49)ఈమె గత ఐదు సంవత్సరాల నుంచి మతిస్థిమితం సరిగా లేకుండా ఉండేది. అప్పుడప్పుడు బంధువుల ఊర్లకు వెళ్లి తిరిగి వచ్చేది. కానీ ఈ నెల 11వ తారీకు న ఇంటి నుంచి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రానందున ఆమె కొడుకు కేశపాగ రాములు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని శ్రీరంగాపురం ఎస్ఐ రామకృష్ణ తెలియజేయడం జరిగింది.

## బోడ్రాయి ఉత్సవాలకు విరాళం

**రాజాపూర్, మే 24 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల పరిధిలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో కోటమైసమ్మ బొడ్రాయి గ్రామ నాభి పండుగ ఈ నెల 28 నుంచి వచ్చే నెల ఒకటవ తేది వరకు నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం గుండ్లపొట్లపల్లి గ్రామానికి చెందిన కొందరు గ్రామ పెద్దలు విరాళం కోసం శ్రీనివాస్ నాయక్‌ను సంప్రదించగా రూ.51లు విరాళంగా అందజేశారు. కోట మైసమ్మ బొడ్రాయి పండుగకు విరాళం అందజేసిన శ్రీనివాస్ నాయక్‌కు ఈ సందర్భంగా గుండ్ల పొట్లపల్లి గ్రామ పెద్దలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుంద పుట్టపల్లి గ్రామస్తులుగోవర్ధన్, మాసయ్య, గోపాల్,రాజశేఖర్‌రెడ్డి, రఘుపతి, నర్సింలు ఉన్నారు.

## ఆపరేషన్ సింధూరం విజయోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

**ఖిల్లా గణపురం, మే24 ప్రభాతవార్త.** ఆపరేషన్ సింధూరం విజయవంతం సందర్భంగా మండల కేంద్రంలో శనివారం యువశక్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తో పాటు ఎస్ ఎల్ మురళి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే సింధూరం విజయోత్సవం సందర్భంగా భారత దేశంలో మొట్టమొదటి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయం అన్నారు. జననీ కంటే జన్మభూమి గొప్పది అని ఎంతో మంది జవాన్లు దేశ భద్రత కోసం వాళ్ళ ప్రాణాల్ని త్రు ణపాయంగా పెట్టేస్తున్నారని అలాంటి జవాన్లకు ఏదైనా ఆపద వస్తే రక్తం ఇచ్చే ప్రాణాల్ని కాపాడడానికి భారతదేశ యువత సిద్ధంగా ఉంది అని తెలిపారు. అవసరం వచ్చిన యువకులు రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈరోజు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన యువకులందరినీ అభినందించారు కార్యక్రమంలో ఆకారం ప్రకాష్ బుచ్చిబాబు గౌడ్ మహేందర్, మునగాళ్ల బాబు పలువురు యువకులు పాల్గొన్నారు.



## గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**■ నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే24 ప్రభాతవార్త:** సీసీఎల్ఏ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) నిర్వహించే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, సీసీఎల్ఏ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారికి కేటాయించిన విధులకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష నిర్వహించే చూస్తామన్నారు. జిల్లాలో 118మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నాగర్‌కర్నూలు పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామని, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, పర్యవేక్షణ అధికారి రవికుమార్, చీఫ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నుంచి విద్యార్థులను రక్షించాలి

**■ తెలంగాణ విద్యా రిసోర్స్ పర్సన్ రవి చంచల**


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ విద్యా రిసోర్స్ పర్సన్ రవి చంచల

**భూత్పూర్,మే 24,ప్రభాతవార్త:** కొందరు విద్యార్థులు చదవుల పట్ల అశ్రద్ధ వహిస్తూ మాదక ద్రవ్యాల పట్ల తమ దృష్టిని సారించి తమ విలువైన భావి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని,ఇలాంటివిద్యార్థుల్ని వాటి బారిన పడకుండా ఉపాధ్యాయులు విద్యార్థుల్ని సక్రమ మార్గంలో నడిపించాలని తెలంగాణ రిసోర్స్ పర్సన్,డ్రగ్స్ నియంత్రణ మాస్టర్ ట్రైనర్ రవిచంచల కోరారు.శనివారం డ్రగ్స్ నిర్మూలనపై నిర్వహించిన గజిటెడ్ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంలో రవిచంచల పాల్గొని మాదక ద్రవ్యాల నిర్మూలనపై మాట్లాడారు.ఈ సందర్భంగా రవి చంచల డ్రగ్స్ నిర్మూలన,మాదక ద్రవ్యాల బారి నుంచి విద్యార్థుల్ని కాపాడడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాటి వల్ల వాటిల్లే జరిగే నష్టాలు,అనర్థాలను రవి చంచల వివరిం చారు.మాదక ద్రవ్యాలకు బానిసైన యువత చదువులో వెనకబడిపోవడమే కాకుండా ఆనారోగ్యం పాలై వారి భవిష్యత్తును చేతులారా పాడుచేసుకుంటున్నారని రవిచంచల ఆవేదన వ్యక్తంచేశారు.పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులతో పాటుఉపాధ్యాయులు విద్యార్థులఅభివృద్ధికి పాటు పడుతూ ,డ్రగ్స్‌ను కట్టడి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బాలు యాదవ్,ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్,ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివయ్య,కోర్స్ ఇంచార్జీ యాదయ్యలతో పాటు జిల్లాలోని గజిటెడ్ ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలను విద్యార్థులలో పెంచేలా కృషి చేయాలి

**◆ మండల విద్యాధికారి శంకర్‌నాయక్**


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శంకర్‌నాయక్

**కల్వకుర్తి, మే 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కల్వకుర్తి ఎంఈఓ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 5 రోజులుగా నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. శిక్షణ చివరి రోజులో భాగంగా మండల విద్యాధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులలో వివిధ సబ్జెక్ట్‌లలో ఎక్కడ వెనుక బడుతున్నారో ఆ విద్యా ప్రమాణాలను పెంచేలా కృషి చేయాలనీ, రాష్ట్ర సూచనల మేరకు వేసవి సెలవులలో కూడా ప్రతి శుక్రవారం తల్లి దండ్రుల సమావేశాన్ని నిర్వహించి బడి బాటలో భాగంగా ఈ సంవత్సరం 20 ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచాలన్నారు. కంప్యూటర్ ఆధారిత విద్యద్వారా వెనుక బడిన విద్యార్థులలో ప్రమాణాలు పెంచేలా కృషి చేయాలన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర తెలుగు విషయ నిపుణులు లక్ష్మీనరసింహారావు, జిల్లా విషయ నిపుణులు నెహ్రు ప్రసాద్, రఘు రామ్, శోభనబాబు, రాజేందర్ మరియు మండల విషయ నిపుణులు సుభాన్, శ్రీను, రాజు, శ్రీనివాసులు, నరేందర్, వెంకటేశ్వర్ గౌడ్, సందీప్, నరేష్, పర్వతాలు, శివకుమార్, మల్లేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**◆ మండల విద్యాధికారి శ్రీనివాసులు ◆ ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ శిబిరం**


ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ తీస్తున్న ఉపాధ్యాయులు

**పానగల్, మే24 ప్రభాతవార్త:** జూన్ ఒకటో తారీకు నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమానికి ఆయా గ్రామాలలోని ప్రజాప్రతి నిధులు, ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు అన్నారుగత ఐదు రోజులుగా మండల కేంద్రంలో జరుగుతున్న మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు (5వరోజు) సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలపై రూపొం దించిన ఆడియో వాయిస్ రికార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఇస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, మధ్యాహ్న భోజనము, రెండు జతలయూనిఫాం వాటితో పాటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యా యులు, చక్కటి భవన వసతి, అలాగే ఇటీవల వెలువడ్డ ఎస్ఎస్సి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్ గా ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లు రావడం, అలాగే గురుకుల సీట్లు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 100 శాతం సీట్లు సాధించడం లాంటి అంశాలను ప్రస్తావిస్తూ, ఒక ఆడియోవాయిస్ మెసేజ్ రికార్డు గ్రామాలలో ప్రచార నిమిత్తం రూపొందించడం జరిగిందన్నారుఈ ఆడియో లాంచింగ్ కార్యక్రమానికి శిక్షణలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించడం పరిశుదాయకమని ఎంఈఓ అన్నారు.. అలాగే ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను, విశిష్టతలను ప్రతి ఉపాధ్యాయుడు గ్రామాలలో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు ఇటీవల కాలంలో ప్రభుత్వం ప్రభుత్వ బడుల బలోపేతానికి రకరకాల రూపాల్లో మౌలిక వసతులను కల్పించడం, ఉపాధ్యాయులు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ ఉన్నారన్నారు ఉపాధ్యాయుల కృషికి తోడుగా సమాజ భాగస్వామ్యం కూడా ఉండాల్సిన అవసరం ఉన్నందున. ప్రత్యేకించి ప్రజాప్రతినిధులు చేయూతను అందిస్తే ప్రభుత్వ బడులకు పూర్వ వైభవం తిరిగి తీసుకురావచ్చున్నారు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మాజీ జెడ్పిటిసి రవి లు మాట్లాడుతు ఉపాధ్యాయుల కృషి సంతృప్తికరంగా ఉందని, నిరంతరం మీకు తోడుగా ఉంటామని ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందించే వసతులు తో పాటు అవసరమైన సహకారం లభిస్తుందని బడిబాట కార్యక్రమంలో మాపాత్రను మేము సక్రమంగా పోషిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో నమోదు చేయాలి


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పోలీసులు

**నారాయణపేట,మే 24 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా,స్నేహపూర్వకంగా సానుభూతితో ప్రవర్తించాలి. ఎఫైర్ నమోదు చేసినవెంటనే రసీదు తప్పకుండా ఇవ్వాలని, శనివారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఈ కేసులో లెర్నింగ్ సెంటర్లో పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే రిసెప్షన్ పోలీస్ అధికారులతో ఒక్కరోజు శిక్షణ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిఆర్బి ఎస్ఐ సునీత మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వివిధ రకాలైన అభ్యర్థనలు, ఫిర్యాదులు, సమాచారం, సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా ఉండాలని వారి సమస్యనుసావధానంగా విని పోలీస్ స్టేషన్లో న్యాయం జరుగుతుందని నమ్మకం, భరోసా, భద్రత కల్పించాలని తెలిపారు. ఫిర్యాదు తీసుకున్న వెంటనే సీసీ టీఎన్ఎస్ పిటిషన్ మేనేజ్మెంట్ అప్లికేషన్‌లో ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్రతి ఫిర్యాదుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఎఫైర్ కాపీ ఇవ్వాలని తెలిపారు. ఫిర్యాదుదారులను వాటి తీవ్రతను బట్టి పై అధికారులకు కల్పించి తగిన న్యాయం కల్పించాలని తెలిపారు. ఫిర్యాదు పెండింగ్‌లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఎందుకొరకు పెండింగ్లో ఉందని ఫిర్యాదుదారానికి సెల్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఐటి కోర్ టీం ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానం, ఆన్లైన్లో తప్పులు లేకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రొజెక్టర్ ద్వారా వివరించడం జరిగింది. ఈ ట్రైనింగ్ సమావేశంలో ఐటీ కోర్ టీం శ్రీనివాసులు, శ్రీజ, మహేష్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసులు పాల్గొన్నారు.

## కంచిరావుపల్లి తండాలో 4 ఇండ్లలో చోరీ

**పెబ్బేరు, మే 24 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి తండాలో శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నాలుగు ఇండ్లలో చోరీ చేశారని పెబ్బేర్ ఎస్సై యుగంధర్ రెడ్డి తెలియజేశారు. రత్నావత్ వినాయక్ ఇంట్లో మూడు జతల కమ్మలు తులంనర బంగారు, 40 తులాలు కడియాలు, రత్లావత్ జమ్మలమ్మ ఇంట్లో 70 తులాల వెండి కడియాలు, రత్లావత్ పీరియా, మొత్తం నాలుగు ఇండ్లు చోరీ చేశారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంక్వయిరీ చేస్తున్నామని పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలియజేశారు.

## పెబ్బేరు నూతన తహసీల్దార్‌గా మురళిగౌడ్


పెబ్బేరు తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన మురళిగౌడ్

**పెబ్బేరు, మే 24 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం నూతన తాసిల్దారుగా శ్రీమంతుల మురళి గౌడ్ శనివారం రోజు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న లక్ష్మి గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. శ్రీరంగాపురం మండలం తహసిల్దార్‌గా పనిచేస్తున్న మురళి గౌడ్ బదిలీపై పెబ్బేరుకు వచ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలు సమస్యలపై ఎప్పుడైనా నేరుగా కలవచ్చని మధ్యవర్తులను సంప్రదించరాదని అలాగే మైనింగ్ ఇసుక తప్పనిసరిగా అనుమతులు పొంది ఇసుక, మట్టిని గాని తొవ్వుకోవాలని నిబంధనలు అతిక్రమించి పట్టిన తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ మురళి గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమాలు డిప్యూటీ తాసిల్దార్ నందకిషోర్,ఆర్ఐ రాఘవేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్, సర్వేయర్ వెంకటలక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ సైనికులకు మద్దతుగా తిరంగా ర్యాలీ

**వనపర్తి రూరల్, మే 24 ప్రభాతవార్త:** పాకిస్తాన్ టెర్రరిస్టులు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రం పెహల్గాంలో జరిపిన మారణకాండకు ప్రతీకారంగా భారత రక్షణ దళాలు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ సైనిక చర్య విజయవంతమైన సందర్భంగా భారతదేశ సైనికులకు మద్దతుగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో సాయంత్రం 4:00 గంటలకు తిరంగా ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి హాజరుకానున్నారని కావున భారతీయ జనతా పార్టీ శ్రేణులు,సానుభూతిపరులు, వర్తక వాణిజ్య సంఘాలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు తిరంగార్యాలీలో పాల్గొని భారతదేశ సైనికులకు మద్దతుగా నిలబడి ఐక్యతను చాటి చెప్పాలని తిరంగా ర్యాలీ జిల్లా కన్వీనర్ పెద్ది రాజు, కో కన్వీనర్ కదిరే మధు తెలియజేశారు.

## ఆకర్షణీయంగా ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు

**మండల విద్యాధికారి జయరాములు**


మాట్లాడుతున్న మండల విద్యాధికారి

**పెబ్బేరు, మే 24 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లోనిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ శనివారం ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎఫ్ఎల్ఎన్‌పై ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలకేంద్రంలో నాలుగో రోజు శిక్షణా తరగతులు కొనసాగాయి. శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభతరంలో ఏ విధంగా బోధించాలో మెలకువలు నేర్చుకోవడం జరిగింది. ఈ శిక్షణా తరగతుల్లో శిక్షణ పొందిన తరువాత నేర్చుకున్నటువంటి ప్రతి అంశాన్ని తరగతి గదిలో విద్యార్థులకు వినియోగించినప్పుడే ఈ శిక్షణ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని మండల విద్యాధికారి ఎస్ జయరాములు తెలియజేశారు.

## అదృశ్యమై అపస్మారక స్థితికి పోలీసుల చొరవతో తప్పిన ప్రాణాపాయం


అపస్మారక స్థితిలో పడి ఉన్న బంగారయ్య

**బిజినేపల్లి, మే24 ప్రభాతవార్త:** అదృశ్యమైన వ్యక్తి అపస్మారక స్థితికి చేరడంతో గుర్తించిన పోలీసులు సకాలంలో ఆసుపత్రికి తరలించడంతో ఓ వ్యక్తి ప్రాణాపాయం తప్పింది. ఎస్ఐ కె.శ్రీనివాస్ వివరాల మేరకు వెలుగొండ గ్రామానికి చెందిన గుంత బంగా రయ్య గత మంగళవారం ఇంటినుండి వెళ్ళినట్లు గుంత కృష్ణయ్య ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కాగా శనివారం వట్టెం గ్రామ సమీపంలోని రోడ్డు పక్కన గుంత బంగారయ్య పడిపోయి ఉండ డాన్ని గుర్తించిన పోలీసులు 108 వాహనంలో నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. అపస్మారక స్థితిలో ఉన్న బంగారయ్య ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు ఎస్ఐ వివరించారు. అదృశ్యమైన వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండ డం సకాలంలో పోలీసులు స్పందించి అతన్ని ప్రాణాలనుంచి కాపాడినందుకు సిబ్బందిని అభినందించారు.

## పెళ్లికి ఆర్థిక చేయూత

**రాజాపూర్, మే24 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం సింగమ్మ గూడ తాండ గ్రామపంచాయతీలోని హేమ్ల నాయక్ తాండాకి చెందిన సభావత్ శంకర్ నాయక్ కూతురు లావణ్య వివాహానికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నేత సభావత్ రాఘవేందర్ నాయక్.ఈ కార్యక్రమంలో జనంపల్లి శశికళరెడ్డి, హీర్య నాయక్, మాజీ వార్డ్ మెంబర్ గోపాల్ నాయక్, మండల కాంగ్రెస్‌పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నార్యనాయక్, రాందాస్ నాయక్, శంకర్‌నాయక్, శివనాయక్, శ్రీకాంత్ నాయక్ ,రాజు,గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పెళ్లికి ఆర్థిక సాయం అందజేసిన దృశ్యం

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆరోపణలు అవాస్తవం

**జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పరిహారం విషయంలో ఎమ్మెల్యే మాట్లాడడం సరి కాదు**

**జడ్చర్ల, మే 24 ప్రభాతవార్త:** జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పరిహారం విషయంలో ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి మాటలు అవాస్తవమని జడ్చర్ల బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా పార్టీ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. జడ్చర్ల నుండి కోదాడ వరకు 220 కి.మీ మేర నిర్మాణం జరిగిన 167 జాతీయ రహదారి జడ్చర్లతో పాటు అనేక పట్టణాల మీదుగా వెళ్ళిందని, జడ్చర్ల, కల్వకుర్తి, దేవరకొండ, హాలియా పట్టణాల మీదుగా వెళ్లిన నేషనల్ హైవేలో అనేక మంది ఇండ్లు, భూములు కోల్పోయారు. జాతీయ రహదారి నిబంధనల ప్రకారం జడ్చర్ల పట్టణంతో పాటు మిగతాచోట్ల కూడా ఎక్కడా బాధితులకు పరిహారం ఇవ్వలేదని పేర్కొన్నారు.రోడ్డు మధ్య నుండియాబై ఫీట్ల తరువాత ఇండ్లు కోల్పోయిన వారికి మాత్రమే ఎన్‌హెచ్‌ఏఐ పరిహారం అందించే రూల్ ఉందని పేర్కొన్నారు. జడ్చర్ల నుండి కర్ణాటకలోని చించోలి నేషనల్ హైవేకి కూడా ఇదే తరహా నిబంధనలు ఉన్నాయి. జడ్చర్లలో కూడా ఇవే నిబంధనలు వర్తించాయి. పరిహారం విషయంలో జడ్చర్ల పట్టణ ప్రజలకు ఎటువంటి అన్యాయం జరగలేదు. జాతీయ రహదారుల సంస్థ నిబంధనల ప్రకారమే బాధితులకు పరిహారం అందుతుందనే విషయం ఎమ్మెల్యే గ్రహించాలని హితవు పలికారు.

### ఐక్యత చాటుతూ.. అంతా ఏకమై..

## జడ్చర్లలో సింధూర్ సంఘీభావ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**జడ్చర్ల, మే 24 ప్రభాతవార్త:** ఆపరేషన్ సింధూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపుతున్నది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి జడ్చర్లలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం చేయుటకు రేపు సాయంత్రం 4 గం.లకు మన మాధవీయంలో (ఆర్ఎస్‌వ్ కార్యాలయం) సన్నాహక సమావేశానికి ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ కార్యక్రమంలో గంగుల వేణుగోపాల్ విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి మూర్తి లావణ్య ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నికిత్, సాయి, సాహితి రెడ్డి,అమర్నాథ్‌గౌడ్, బాలవర్ధన్ గౌడ్, కాల్వరాంరెడ్డి రాజు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు. రిటైర్డ్ సైనికులు సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ పుర ప్రముఖులు సంఘ సేవకులు వివిధ సంఘ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



పెబ్బేరు వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**పెబ్బేరు, మే24 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలోని మార్కెట్ యార్డు ను,చెలిమిళ్ళ, వెంకటాపూర్, అయవారిపల్లి వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం రోజు సందర్శించారు.వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తేమ శాతం సరిగ్గా వచ్చిన వడ్లను తూకం చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. లారీలు వచ్చిన వెంటనే ధాన్యాని మిల్లులు, గోదాములకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. అకాల వర్షాలు పడుతుండటంతో వడ్లు తడవిపోకుండా టార్పాలిన్ కప్పాలని నిర్వాహకులను ఆదేశించారు. ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రతి కొనుగోలు కేంద్రానికి లారీలు ప్రతి రోజూ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉన్న శ్రీరంగాపూర్‌కొనుగోలు కేంద్రం సిఇఒకు,ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించారు.

## 97.91 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

**నారాయణపేట, మే24 ప్రభాతవార్త:** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోమటి చందు తండ్రి కోమటి బాలవర్ధన్ అనే వ్యక్తి ఇంటి వద్ద పిడిఎస్ రైస్‌ను టిఎస్ 03 యుబి 1366 బొలెరో వాహనంలో లోడ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు సివిల్ సప్లై అధికారి డిటి కాళ్లప్ప, నారాయణపేట రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని విచారించగా 211బ్యాగ్ లు 97.91 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ డిటి కాలప్ప పంచనామా అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ట్రేని ఎస్సై గాయత్రి తెలిపారు. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్‌ను నిల్వ ఉంచిన, అమ్మిన, రవాణా చేసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## చేనేత కార్మికుల ఇండ్లను సందర్శించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్

**నారాయణపేట టౌన్, మే 24 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణంలోని ఆయా వార్డుల్లో చేనేత కార్మికుల ఇండ్లను శనివారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్‌కుమార్ రెడ్డి సందర్శించి చేనేత మగ్గాలను పరిశీలించారు.అనంతరం చేనేత కార్మికులచే కె.రాజ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సరుకు తయారీ, పెట్టుబడి, రాబడి, మార్కెటింగ్ వ్యవస్థ చేనేత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. చేనేత కార్మికులను పలకరించిన వారిలో ఫౌండేషన్ సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

## నేడు దామరగిద్దలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నారాయణపేట టౌన్, మే 24 ప్రభాతవార్త:** నేడు దామరగిద్ద మండల కేంద్రంలోని రెయిన్‌బో స్కూల్ పాఠశాల ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శిబిరం ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని దామరగిద్ద మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన



**నారాయణపేట టౌన్, మే 24 ప్రభాతవార్త:** ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన ఉంటుందని పదవ తరగతి పాసైన ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పొంది నాణ్యమైన విద్యను అభ్యసించి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశం సద్వినియోగం చేసు కోవాలని కోరుతూ శనివారం దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బందిచే మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాల్లో పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో కళాశాల సీనియర్ అధ్యాపకులు రాంరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసి, సిఈసి తెలుగు ఇంగ్లీష్ మధ్యమాలలో ప్రవేశాలుప్రారంభమయ్యాయన్నారు. కళాశాలలో చదివి విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు,ప్రతివిద్యార్థికి స్కాలర్‌షిప్ సౌకర్యం, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన సౌకర్యం ఉంటుందన్నారు. ప్రచారం నిర్వహించిన వారిలో కళాశాల సిబ్బంది జగదీష్ రావు, రషీద్‌తో బాటు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## స్క్రీనింగ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**వనపర్తి క్రైమ్, మే 24 ప్రభాతవార్త:** ఆదివారం జరిగే గ్రామ పరిపాలన అధికారుల స్క్రీనింగ్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలియజేశారు. శనివారం గ్రామ రెవెన్యూ అధికారుల స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణపై హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ విఆర్ఒ, విఆర్ఏలకు గ్రామ పరిపాలన పోస్టుకు స్క్రీనింగ్ పరీక్షను టిఎస్ పిఎస్‌సి తరహాలో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పరీక్ష పూర్తి అయిన తర్వాత జవాబు పత్రాలను స్పెషల్ మెసెంజర్ ద్వారా ఎస్కార్ట్‌తో హైదరాబాద్‌లోని జెఎన్‌టియుకు పంపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 97మంది విఆర్ఒలు, విఆర్ఎలు దరఖాస్తు చేసుకొన్నారని,వారికి ఆదివారం వ్రాత పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించే పరీక్షకు నోడల్ అధికారి, అబ్జర్వర్‌ను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రంలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావడానికి వీలులేదని, అభ్యర్థులు ఉదయం 9:30 నుంచి 10 గంటల వరకు పరీక్షా కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని 10 గం.ల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి లేదని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం,ఎఒ భాను ప్రకాశ్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో ముందుకు వెళ్లేటట్లు మార్గ నిర్దేశం చేయాలి

■ **జిల్లా విద్యా అధికారి గోవిందరాజు**

**నారాయణపేట టౌన్, మే 24 ప్రభాతవార్త :** శిక్షణలో నేర్చుకున్న విషయాలు విద్యాలయాల్లో ఉపయోగించి విద్యార్థులకు మార్గం నిర్దేశం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. నారాయణపేట మండలం జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడిన 5 రోజుల హిందీ ఉపాధ్యాయుల సామర్థ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. శిక్షణలో ఆధునిక బోధనా పద్ధతులు,సాంకేతిక వనరుల వినియోగం, మూల్యాంకన విధానాలపై నిపుణులు ఉపన్యాసాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు సమూహ చర్చలు, ప్రాక్టికల్ యాక్టివిటీలలో భాగస్వాములై పరస్పర అనుభవాలను పంచుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాధికారి గోవిందు రాజులు హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణ ఉపాధ్యాయుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు విద్యాలయాల్లో ఉపయోగించి విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లేటట్లు మార్గం నిర్దేశం చేయాలని అన్నారు. దీని ప్రభావం విద్యార్థుల ప్రగతిపై స్పష్టంగా కనిపిస్తుంది అని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్పిలుగా వ్యవహరించిన సంగీత, శ్రీనివాస్, విస్కిన్ రాకేష్ కుమార్ గనేచారి, మహేష్ కుమార్ ఇంతకుముందు కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎంఈఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్రకుమార్, యాదయ్యశెట్టి రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు రాములు ప్రధాన కార్యదర్శి విబిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

**కొప్పునూరు సింగల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి**



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సింగిల్ విండో చైర్మన్ బి.నరసింహారెడ్డి

**చిన్నంబావి, మే 24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరి సాగుచేసిన రైతుల నుండి ధాన్యాన్ని చివరి గింజల వరకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తామని కొప్పునూరు సింగల్ విండోస్ చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో సింగల్ విండో ఆధ్వర్యంలో వరిధాన్యం కేంద్రాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతు పక్షపాతి అని రైతులకు ఎల్లవేళలా అండగా నిలుస్తూ రుణమాఫీలు, రైతు భరోసా, బోనసులు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వరి ధాన్యం సాగుచేసిన రైతులు అధైర్యపడద్దని చివరి ధాన్యాని సైతం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఖరీఫ్, రబీ కాలాల్లో సన్న వరి సాగు చేసిన రైతులకు 500 బోనస్ చెల్లించి కొనుగోలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఏ గ్రేడ్ దొడ్డ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300 చెల్లిస్తున్నామనీ రైతులు కొనుగోలు కేంద్రాలకు తాలు లేకుండా,17 తక్కువ మ్యాచర్ ఉన్న వడ్లను తీసుకు రావాలని సూచించారు. ధాన్యాన్ని తరలించిన వారంలోపే ప్రభుత్వం రైతులఖాతాలో డబ్బులు వేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో సీఈవో నాగ రాజు, డైరెక్టర్ వెంకటస్వామి, నాయకులు సుధాకర్ నాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

**మక్తల్, మే 24 ప్రభాతవార్త:** పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మక్తల్ నియోజకవర్గంలో చేపడుతున్న కెనాల్ నిర్మాణ పనులతో మక్తల్ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశంఉందని, ఈ ప్రాంత రైతాంగానికి అన్యాయం చేస్తే ఏమాత్రం సహించేది లేదని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని కాట్రేవ్‌పల్లి గ్రామ రైతులు శనివారం మక్తల్ పట్టణంలోని చిట్టెం నివాసంలో ఆయనను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. భూత్పూర్ రిజర్వాయర్ నిర్మాణంతో ఇప్పటికే తమ విలువైన భూములను కోల్పోయామని, మళ్లీ పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంతో మరోసారి భూములను ఇచ్చేందుకు సిద్ధంగా లేమని రైతులు అన్నారు. మార్కెట్‌ధరకు అనుగుణంగా తమ భూములకు నష్టపరిహారం అందిస్తేనే సర్వేకు ఒప్పుకుంటామని రైతులు అన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పక్షాన అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం అన్నారు.

## ఆకట్టుకున్న స్నేక్ షో

**అవగాహన కల్పించిన డిఎఫ్‌ఓ సత్యనారాయణ**




అవగాహన కల్పిస్తున్న డిఎఫ్‌ఓ సత్యనారాయణ

**మహబూబ్‌నగర్, మే24 ప్రభాతవార్త:** మయూరి ఎకో పార్క్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో నక్షత్ర ఈవెంట్స్ వారు స్నేక్ షోని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ హాజరుయ్యారు. వేసవి సెలవుల లో భాగంగా ప్రతి రోజు ఒక షో ఉంటుందని శనివారం స్నేక్ షో ఆదివారం మ్యాజిక్ షో నిర్వహిస్తారని ఈ సదావకాశాన్ని సందర్శకులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్నేక్‌షోలో భాగంగా ప్రొఫెసర్ సదాశియ్య విద్యార్థులు రాహుల్, ఇతర సభ్యులు పాముల గురించి సందర్శకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ కమాలుద్దీన్, స్థానిక సెక్షన్ ఆఫీస్ వాసవి, నక్షత్ర ఈవెంట్స్ నరేష్ పాల్గొన్నారు.

## కళాకారునికి ఘన సన్మానం

**కొల్లాపూర్, మే 24 ప్రభాతవార్త:** వృత్తిరీత్యా ప్రభుత్వ ఉద్యోగి, ప్రవృత్తి రీత్యా కళాకారుడైనటువంటి కేసరి కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఏఎస్ఐగా ప్రమోషన్ సందర్భంగా తగిలి వెంకటపతిని కొల్లాపూర్ నియోజక వర్గంలోని కళాసంఘాలు, కళాకారులు అందరూ వెంకటపతిని ఘనంగా సన్మానించడం జరిగింది. వృత్తిరీత్యా భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన పదవులను పొందాలని, కళారంగంలో కూడా కళాకారునిగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొల్లాపూర్ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.శ్రీనివాస్ పాల్గొని వెంకటపతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు జీకే వెంకటేష్, సాహితీ నాటక కళా సమితి పెంట్లవెల్లి అధ్యక్షులు వేణుమాధవ్‌గౌడ్, నాగేశ్వరరావు శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి సభ్యులు వెంకటయ్య గౌడ్, వెంకటస్వామి, వెంకటేష్ నాయుడు,రామకృష్ణ, తదితరులు వెంకటపతికి శుభాభివందనములు తెలియజేశారు.

## సీనియర్ వీడియో జర్నలిస్టుకు ఎమ్మెల్యే యెన్నం నివాళి



తౌహిద్ పార్థీవదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

**మహబూబ్‌నగర్, మే24 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌కు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్టు తౌహిద్ శనివారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. ఆ విషయాన్ని స్థానిక పాత్రికేయుల ద్వారా తెలుసుకున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బోయపల్లి గేట్ వద్ద గల మజీద్‌లో తౌహిద్ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని, తౌహిద్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేతో పాటుఫయాజ్, అజ్మత్‌అలి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సాదుల్లా, ప్రవీణ్ కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్‌చారి, నరేందర్ గౌడ్, చింతకాయల రవి, వెంకటేష్, సతీష్, రామకొండ,షాబుద్దిన్, తదితరులు ఉన్నారు.

### బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

**నారాయణపేట టౌన్, మే24 ప్రభాతవార్త:** బాల్య వివాహం జరుగుతుందని సమాచారం తెలుసుకున్న సిడబ్ల్యూసి పోలీసులు శనివారం దామరగిద్ద మండలం బాపన్‌పల్లి గ్రామాన్ని సందర్శించి బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు.అందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బాపన్‌పల్లి గ్రామానికి చెందిన రాజుతో మద్దూరు మండలం పెదురుపాడు గ్రామానికి చెందిన అనురాధతో పెళ్లి చేసేందుకు నిర్ణయించారు. శనివారం బాపన్‌పల్లి గ్రామంలోఅబ్బాయి ఇంటిదగ్గర పెళ్లి జరగనుంది.బాల్య వివాహం జరుగుతుందని సమాచారం తెలువడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం అమ్మాయిని విచారణ నిమిత్తం సిడబ్ల్యుసి కార్యాలయం నారాయణపేటకు తరలించారు.

## హైవే విస్తరణ బాధితులకు పరిహారం కోసం కృషి చేస్తా

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తన కార్యకర్తకు సంబంధించిన ఇల్లు కూలగొట్టాల్సి వస్తుందని నేషనల్ హైవే డిజైన్ మార్చారని, ఈ కారణంగానే రోడ్డుకు ఒకవైపు ఎక్కువగా కొట్టేసి, మరోవైపు తక్కువగా కొట్టారని ఇదెక్కడి న్యాయమన్నారు. ఇప్పుడు అఖిలపక్షం సమావేశం పెట్టుకున్నప్పుడు గతంలో ఎవరి ఇళ్లు పోకూడదని హైవే అలైన్ మెంట్ మార్చారో గుండెలపై చేయివేసుకొని ఆలోచించాలని అనిరుధ్ రెడ్డి హితవు పలికారు. ఈ అలైన్‌మెంట్ మార్చినప్పుడు లక్ష్మారెడ్డి ఏం ఆలోచించారని, ఈ విషయంగా అసలు ఆయనకు అవగాహన ఉందా? అని విమర్శించారు. ఈ కారణంగా నష్టపోయిన వారికి పరిహారం ఇప్పించడానికి తాను ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. దీని కోసం రహదారి విస్తరణలో నష్టపోయిన జడ్చర్ల పట్టణ వాసులు తమ వివరాలతో కూడిన దరఖాస్తులను తన క్యాంపు కార్యాలయంలో అందించాలని కోరారు.

## గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

గద్వాల పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు కొనసాగుతుందని తెలిపారు. గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామని, కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండాపర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని, నియమ నిబంధనలు తు.చ.తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఏఓ నరేందర్, తహసిల్దార్ మల్లికార్జున్, పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్, ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు : డీఈఓ

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులకు రిసోర్స్ పర్సన్లు అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నవీనబోధనా పద్ధతులు,నైపుణ్యాలను జోడిస్తూ మరింత సమర్థవంతమైన తరగతి బోధన పద్ధతులను కొనసాగించాలని డీఈఓ సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి వృత్యాంతర ఉపాధ్యాయ శిక్షణ తరగతులు దోహదపడతాయని డీఈఓ పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి వివిధ స్థాయిలలో దశలవారీగా సబ్జెక్టుల వారీగా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 25శిక్షణ కేంద్రాల్లో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, సత్యనారాయణశెట్టి తదితరులు ఉన్నారు.

## గర్భిణీకు మెడికల్ కిట్ల పంపిణీ



మెడికల్ కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, మే 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ముకురాల గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. మెడికల్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్‌రావు, కల్వకుర్తి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుబావండ్ల మధు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్, ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు రేణయ్య,జంగయ్య,షఫీ, శరత్,మల్లేష్, పరశురాములు, మల్లేష్, ఆశావర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం



**వనపర్తి రూరల్, మే24 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో జిల్లా స్థాయి ఉపాధ్యాయ శిక్షణ శిబిరము 5వరోజు జరుగుతున్న ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు బోధనభ్యసన సామాగ్రి తయారీ, తరగతి గదిలో దాని ప్రాముఖ్యత అనే అంశముపై డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ (డిఆర్‌పి)లు సుదర్శన్ రావు,శ్రీనివాసులు, మల్లేష్ కుమార్ ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఉపాధ్యాయులకు బోధనాభ్యాసన సామాగ్రిని ఎలా తయారు చేసుకోవాలో డిఆర్‌పిలు తెలియజేశారు. క్రొత్త ఐడియాలు రూపొందించుకోవడం, మన స్వంత ల్యాబ్‌ను సరిగ్గా నిర్వర్తించుకోవడం చేయాలి. ఈసందర్భంగా డిఆర్‌పి ఐ.సుదర్శన్‌రావు బోధనోపకరణముల తయారీలో మెళకువలను, ప్రయోగశాలను ఎలా ఉపయోగించే పద్ధతులను, బోధనలో డిజిటల్ పద్ధతులను,ఐసిటి టూల్స్‌ను, సైన్స్ బోధనకు ఉపయోగపడే వెబ్ సైట్ లను ఎలా ఉపయోగించాలో తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఎంఓ మహనంది,సెంటర్ ఇంచార్జి జ్యోతి, డిఆర్పిలు శ్రీనివాసులు, మల్లేష్ కుమార్, టిబిఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాజాపూర్, మే 24 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అధునాతన బోధనా పద్ధతులలో విద్యార్థులకు బోధించడానికి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని రకాల హంగులతో వసతులతో రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసిన సందర్భంగా ఉపాధ్యాయులకు బోధనలో కొత్తపద్ధతులను ప్రమాణాలనుపెంచడానికి రాజాపూర్ మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్లకు తెలంగాణ సమగ్ర శిక్ష, తెలంగాణ విద్యా శాఖ ఆధ్వర్యంలోఐదురోజుల శిక్షణా కార్యక్రమాన్ని డిజిటల్ తరగ తుల రూపంలో ఏర్పాటు చేశారు. ఈ ఐదు రోజుల శిక్షణా కార్య క్రమాన్ని మండలకేంద్రంలోని జెడ్‌పిహెచ్ రాజాపూర్ పాఠశాలలో మండల విద్యా శాఖ అధికారి కోర్సు డైరెక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు, ఆర్పీలు,రవీందర్‌రెడ్డి,రవి,రవీందర్‌నాయక్, నాగయ్య,అభిలాష్, శివ కుమార్,పురేందర్, నరేష్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**లింగాల, మే 24 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు బావిలో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలోని కోమటికుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ఈ విధంగా ఉన్నాయి.కోమటికుంట గ్రామానికి చెందిన దేశమోని కాశిం (35) తన వ్యవసాయ పొలానికి వెళ్ళి వస్తున్న క్రమంలో పొలం పక్కన ఉన్న బావి గుంతలో కాళ్ళు మొహం కాపాడుకోవడానికి వెళ్ళాడు. కాలు జారి ప్రమాదవశాత్తు గుంతలో పడి బురదలో ఇరుక్కుపోయాడు. పోలం పక్కన ఓ రైతు చూసి కేకలు వేయగా పొలాల చుట్టూ ఉన్న రైతులు వచ్చి చూసి గుంతలో నుంచి బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతుని భార్య కవిత, ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయంపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.